## బక్కి వెంకటయ్యకు సన్మానం



బక్కి వెంకటయ్యను సన్మానిస్తున్న నాయకులు

రాయపోల్, అక్టోబర్ 25: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను రాయపోల్ మండల అంబేద్కర్ సంఘం, బీఆర్ఎస్ నాయకులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో దుబ్బాక నియోజకవర్గం నుంచి బక్కి వెంకటయ్యకు పదవి రావడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు తుడుం నర్సింగరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ రాజు, నాయకులు సాయిలు, ప్రకాశ్, నరేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

రాయపోల్, అక్టోబర్ 25: రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని, కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే అభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని సామాజిక ఉద్యమ నాయకుడు పోచబోయిన శ్రీహరి యాదవ్ అన్నారు. బుధవారం ఆయన రాయపోల్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, స్వయంపాలనతోనే సాధ్యమని ఆచరించి రుజువు చేసిన నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. టిక్కెట్ల కేటాయింపులోనూ ఢిల్లీపై ఆధారపడిన వారు కుర్చీల కుమ్ములాటలతో ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడం తప్ప ప్రజా శ్రేయస్సు పట్టదని ఆరోపించారు. అధికారం కోసం ఒక్క అవకాశం ఇవ్వండంటూ వస్తున్న వాళ్లను నమ్మవద్దని కోరారు. ఢిల్లీకి గులాంగిరి చేసే పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మరని, తెలంగాణలో సుస్థిర పాలన సాధ్యం కాదన్నారు. రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే సర్వోతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందనానరు రాష్ట్రంలో ప్రతిపక్షాలకు స్థానం లేదని సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఉపాధి కూలీల పొట్టకొడుతున్న కేంద్రం

గజ్వేల్, అక్టోబర్ 25: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ఉపాధి హామీ కూలీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని, కూలీల పొట్టగొట్టే విధంగా కేంద్రం వ్యవహరిస్తున్నదని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 52.92లక్షల కుటుంబాలకు ఉపాధి హామీ జాబ్‌కార్డులుండగా అందులో కోటికి పైగా కూలీలున్నారన్నారు. ఉపాధి హామీ కింద ప్రతి ఏడాది 60.77 లక్షల మంది కూలీలు పని చేసే వారున్నారన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 32వేల కుటుంబాలకు చెందిన జాబ్ కార్డులను ప్రభుత్వం తొలగించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని కూలీలకు వంద రోజులు పని కల్పించడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. పనులు కొనసాగుతున్న ప్రాంతాల్లో కూలీలు కుర్చునేందుకు టెంట్‌లు వేసి నీడను కల్పించాలని, నారాయణపేట జిల్లాలో మధ్యాహ్నం భోజనం చేస్తుండగా మట్టి దిబ్బలు కూలడంతో కూలీలు మృతిచెందిన సంఘటన చూసిన కేంద్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయడం లేదన్నారు. పని దినాలను 200 రోజులకు పెంచి కనీస వేతనం రూ.800 చేయాలని కోరారు.

## పారిశుధ్య కార్మికులకు అండగా ఉందాం

జగదేవ్‌పూర్, అక్టోబర్ 25: ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు అండగా ఉండాలని మట్టి మనిషి ఫౌండేషన్ చైర్మన్ పరశురాం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్లనరేశ్ అన్నారు. మండలంలోని తీగుల్ గ్రామానికి చెందిన ముగ్గురు పారిశుధ్య కార్మికులు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. బుధవారం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నరేశ్ సహకారంతో మృతుల కుటుంబాలకు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని చేస్తే కాని పూటగడవని కుటుంబాలు ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో సభ్యులు జర్నలిస్టు నరేశ్, ఉప్పలయ్య, ఐలయ్య, కనకయ్య, ప్రభాకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.



బియ్యం అందిస్తున్న పరశురాం, నాయకులు

# కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేస్తాం

**ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి**



ఎమ్మెల్సీ బండా ప్రకాశ్‌తో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి, తదితరులు

గజ్వేల్అర్బన్, అక్టోబర్ 25: కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముదిరాజ్‌లు కేసీఆర్ వెన్నంటి ఉండి పనిచేస్తారని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బండా ప్రకాశ్ ఆధ్వర్యంలో సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌లో ముదిరాజ్‌ల ఐక్యకార్యాచరణ గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించామని, కేసీఆర్‌ను మరోసారి సీఎంగా చేసేందుకు ముదిరాజ్‌లంతా సమష్టిగా కృషి చేసేందుకు నిర్ణయించినట్లు యాదగిరి తెలిపారు. సీఎం కేసీఆర్ రెండుసార్లు సీఎంగా బాధ్యతలు చేపట్టి ముదిరాజ్‌లను ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. మత్స్యపరిశ్రమను వందరెట్లు అభివృద్ధి చేసి మత్స్యకారులకు ఉపాధి కల్పించారన్నారు. ఫలితంగా విదేశాలు, ఇతర రాష్ట్రాలకు బతుకుదెరువు కోసం వెళ్లిన ముదిరాజులంతా ప్రస్తుతం సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారన్నారు. కేవలం ముదిరాజులే కాకుండా సబ్బండ వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేసి అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేశారన్నారు. ముదిరాజులంతా సీఎం కేసీఆర్‌ను మరోసారి సీఎంగా చేయడానికి శక్తివంచన లేకుండా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులు న్యాయవాది బల్లసత్తయ్య, చంద్రశేఖర్, కనకయ్య, గోపాల్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రధాని అయినా, ఈటలైనా డిపాజిట్ గల్లంతే**

మర్కూక్, అక్టోబర్ 25: గజ్వేల్ అడ్డా బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డా అని గజ్వేల్‌లో ప్రధానమంత్రి అయినా, ఈటల వచ్చి పోటీ చేసినా వారి డిపాజిట్ గల్లంతే అని బీఆర్ఎస్ మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య అన్నారు. బుధవారం ఆయన మర్కూక్‌లో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధిపథంలో దూసుకుపోతున్నదన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రామాలు రూ.వేల కోట్లతో అభివృద్ధి చెందాయని చెప్పారు. దేశంలోనే గజ్వేల్ నియోజకవర్గం రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. గజ్వేల్‌లో ఈటలకాదు జేజమ్మ వచ్చినా డిపాజిట్ దక్కదని ఎద్దేవా చేశారు. గజ్వేల్ ఓటర్లు కేసీఆర్ వెంటే ఉంటామని, లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో సీఎం కేసీఆర్‌ను గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు గెలిచే ప్రసక్తే లేదని, గజ్వేల్ ఓటర్లు ప్రజానాయకుడు, రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని, రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తున్న బీఆర్ఎస్ ఆదరించాలన్నారు

# లక్ష ఓట్ల మెజార్టీయే లక్ష్యం



మాట్లాడుతున్న సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు

గజ్వేల్, అక్టోబర్ 25: గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి మూడోసారి పోటీలో ఉన్న సీఎం కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజార్టీయే లక్ష్యంగా పని చేస్తామని మండల పరిధిలోని అక్కారం సర్పంచ్ బాలచంద్రం, అనంతరావుపల్లి సర్పంచ్ మహేందర్, ఏఎంసీ డైరెక్టర్ నర్సింహులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొమురయ్య, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి శివకుమార్, నాయకులు భాస్కర్, స్వామి, మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం గజ్వేల్‌లో స్థానిక విలేకర్లతో వారు మాట్లాడారు. గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయంటే అది సీఎం కేసీఆర్ కృషితో అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కనిపించని అభివృద్ధి నేడు గ్రామాల్లో అద్భుతంగా జరిగిందన్నారు. కేసీఆర్ రాకతోనే అభివృద్ధి వేగవంతంగా జరిగిందని, ప్రజలు మరోసారి సీఎం కేసీఆర్‌కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా కేసీఆర్ ప్రభుత్వం మరోసారి ఏర్పాటవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ రాకతో అభివృద్ధి 50ఏండ్లు ముందుకు పోయిందని, అలాంటి నాయకుడికి అత్యధిక మెజార్టీ అందించేందుకు రేయింబవళ్లు కష్టపడి ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి గడపకు తీసుకెళ్తామన్నారు. గజ్వేల్ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమయిందని, అందుకు కేసీఆర్‌కు తప్పకుండా భారీ మెజార్టీ అందిస్తామన్నారు.

# హుస్నాబాద్‌లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు

హుస్నాబాద్, అక్టోబర్ 25: హుస్నాబాద్ పట్టణంలో బుధవారం సాయంత్రం స్థానిక పోలీసులు, కేంద్ర ప్రత్యేక బలగాల ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని ఏసీపీ కార్యాలయం నుంచి గాంధీ చౌక్, మల్లెచెట్టు చౌరస్తా, మెయిన్‌రోడ్డు, వ్యవసాయ మార్కెట్ నుంచి నాగారం రోడ్డు, సర్కారు దవాఖాన మీదుగా తిరిగి ఏసీపీ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. అత్యాధునిక ఆయుధాలు, వాహనాలతో ప్రత్యేక బలగాలు ర్యాలీలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఏసీపీ వాసాల సతీశ్ మాట్లాడుతూ అసెంబ్లీ సాధారణ ఎన్నికల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు భద్రతపై భరోసా కల్పించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర ప్రత్యేక బలగాల సహకారంతో నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తామనే ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐ ఎర్రల కిరణ్, ఎస్ఐలు తోట మహేశ్, వివేక్, తిరుపతి, ప్రత్యేక పోలీసు బలగాల అధికారులు పాల్గొన్నారు.

## నవోదయలో ప్రవేశాలకు ఆహ్వానం

వర్గల్, అక్టోబర్ 25: వర్గల్ నవోదయ విద్యాలయ సమితి 2024-25కు గాను 9వ తరగతి, 11వ తరగతిలో పరిమిత సంఖ్యలో ఏర్పడే ఖాళీల భర్తీకి ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డి.రాజేందర్ పేర్కొన్నారు. 9వ తరగతిలో చేరే విద్యార్థులు 8వ తరగతి చదువుతూ 1 మే 2009 నుంచి 31 జూలై 2011 మధ్య జన్మించి ఉండాలన్నారు. అలాగే 11వ తరగతిలో చేరే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరం చదువుతూ 1జూన్ 2007 నుంచి 31జూలై 2009 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు చివరి తేదీ 31 అక్టోబర్ 2023 వరకు గడువు ఉందని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 10 ఫిబ్రవరి 2024న ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ ను సంప్రదించాలని కోరారు.

## తెలంగాణలో బీజేపీకి స్థానం లేదు



గుడి నిర్మాణానికి విరాళం అందజేస్తున్న భట్టుఅంజిరెడ్డి

వర్గల్, అక్టోబర్ 25: రాష్ట్రంలో మరుగున పడిన దేవాలయాలకు పూర్వవైభవం తీసుకువచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ భట్టు అంజిరెడ్డి అన్నారు. బుధవారం వర్గల్ మండలం సామలపల్లిలో నిర్మించబోయే శ్రీపెద్దమ్మతల్లి ఆలయానికి తనవంతు సాయంగా రూ.51 వేల విరాళాన్ని ముదిరాజ్ సంఘం సభ్యులకు అందజేశారు. కేంద్రంలోని బీజేపీ మాటల గారడితో ప్రజలను నమ్మిస్తున్నదని, తెలంగాణలో బీజేపీకి స్థానం లేదన్నారు. కార్యక్రమంలో చింత అంజయ్య, సత్తయ్య, పాపయ్య, కనకయ్య, రమేశ్, రవి, స్వామి, సురేశ్, శ్రీనివాస్, యేసు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

మిరుదొడ్డి(అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 25: అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో సుక్క రాజు, మంగళి దుర్గయ్య గాయపడ్డ విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బుధవారం బాధితులను పరామర్శించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు దుబ్బరాజం, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్, యూత్ విభాగం అధ్యక్షుడు మంగళి రమేశ్, బూత్ కన్వీనర్ నంద్యాల కిషన్, నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాచమల్లు వినోద్‌కుమార్, నాయకులు రాజు తదితరులు ఉన్నారు.

## మునిగడపలో ఆర్థికసాయం

జగదేవ్‌పూర్, అక్టోబర్ 25: మండలంలోని మునిగడప గ్రామానికి చెందిన మంగళి బాలమణి, కాసాని వీరప్ప అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునిగడప బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి రూ. 5 వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. సర్పంచ్ బాల్‌లక్ష్మీఐలయ్య, ఉప సర్పంచ్ లావణ్యమల్లేశం, ఎంపీటీసీ కిరణ్‌గౌడ్, విలేజ్ ప్రెసిడెంట్ గుర్రం సుధాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు మల్లేశం, శివలింగం, స్వామి, నాగయ్య, అనిల్ ఆంజనేయులు, సతీశ్, శ్రీహరి ఉన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

గజ్వేల్, అక్టోబర్ 25: మండల పరిధిలోని జాలిగామ గ్రామానికి చెందిన తండ్రి కనకయ్య, కొడుకు భాస్కర్ కొద్ది రోజుల క్రితం కరెంట్ షాక్ తగిలి మృతిచెందిన సంఘటన తెలిసిందే. అయితే కుమ్మరి భాస్కర్ కుటుంబ సభ్యులకు అతడి స్నేహితులు అండగా నిలిచారు. తలాకొంత వేసుకొని రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.